ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**

**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

బుధవారం, మార్చి 15, 2017,

ఇరవై ఎనిమిదవ సమావేశం, సంపుటం–1, నంబరు–3,

**WEDNESDAY, THE 15TH DAY OF MARCH, 2017,**

**TWENTY EIGHTH SESSION, VOLUME - 1, NO.3**

*****

శాసన పరిషత్తు సచివాలయము,

వెలగపూడి,

అమరావతి – 522503.

**LEGISLATURE SECRETARIAT,**

**VELAGAPUDI,**

**AMARAVATHI - 522503.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీమతి పమిడి శమంతకమణి<br>శ్రీ వాకాటి నారాయణ రెడ్డి<br>శ్రీ బొడ్డు నాగేశ్వర రావు<br>శ్రీ మెట్టు గోవిందరెడ్డి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## బుధవారం, మార్చి 15, 2017.

# అధికార నివేదిక

---

## విషయ సూచిక

---

**(1)**సభా కార్యక్రమం – వాయిదా తీర్మానం

**(2)**ప్రశ్నోత్తరాలు

**(3)** 2017-18 సంవత్సరానికి వార్షిక ఆదాయ–వ్యయ పట్టిక (బడ్జెట్) సమర్పణ

**(4)** 2017–18 సంవత్సరానికి వ్యవసాయ, అనుబంధ రంగాల బడ్జెట్ సమర్పణ

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్

## బుధవారం, 15వ తేదీ, మార్చి, 2017

----

**( సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది )**

**( గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు )**

----

MR. CHAIRMAN: Today, the Budget will be presented in the House at 10.25 a.m. Now, we will take up Question hour.

**1. సభా కార్యక్రమం – వాయిదా తీర్మానం**

డా. ఎం. గేయానంద్ (పట్టభద్రుల నియోజకవర్గం – కర్నూలు, అనంతపురం, కడప): (మైకు లేకుండా) సార్, నేను వాయిదా తీర్మానం ఇచ్చాను.

MR. CHAIRMAN: Today I have received one Adjournment Motion.

The Adjournment Motion given notice of by Dr. M. Geyanand and Sri Yandapalli Srinivasulu Reddy to discuss about the problems of Rayalaseema has been Disallowed.

డా. ఎం. గేయానంద్: (మైకు లేకుండా) సార్, రాయలసీమ అభివృద్ధికి సంబంధించి గవర్నరు గారి ప్రసంగంతో సహా ఎక్కడైనా ప్రస్తావించారా? నేడు రాయలసీమ ప్రాంతంలో ఉన్న నాలుగు జిల్లాలు తీవ్రమైన వివక్షకు, నిర్లక్ష్యానికి, అశ్రద్ధకు గురవుతున్నాయి. ముఖ్యమంత్రిగారు ఇదే సభలో రాజధానిపై ప్రకటన చేస్తూ ఏమి చెప్పారంటే, అభివృద్ధిని వికేంద్రీకరిస్తామని చెప్పారు. ఇది కోటిన్నర ప్రజలకు సంబంధించిన సమస్య.

MR. CHAIRMAN: Geyanand garu, I have disallowed, nothing will go on record. If you are really interested you come under Rule 70. We will see.

**2. ప్రశ్నోత్తరాలు**

**కరవు ప్రభావిత మండలాలు**

ప్రశ్న నెం. 9400 (31)

సర్వశ్రీ మహ్మద్ జానీ, దేవసాని చిన్న గోవిందరెడ్డి, గౌనివారి శ్రీనివాసులు, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన ఉప - ముఖ్యమంత్రి (హోం, విపత్తు నిర్వహణ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని కరవు ప్రభావిత మండలాల ప్రకటనపై కేంద్ర ప్రభుత్వానికి ఏదైనా నివేదికను పంపడమయిందా?

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

ఇ) రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కరవు ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించిన మండలాల జిల్లా వారీ వివరాలేమిటి?

ఈ) అట్టి మండలాలలో కరవు నియంత్రణకు కేటాయించిన నిధుల వివరాలేమిటి; తీసుకున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన ఉప - ముఖ్యమంత్రి (హోం, విపత్తు నిర్వహణ) : శ్రీ నిమ్మకాయల చినరాజప్ప

అ ) అవునండీ,

ఆ) 2016 ఖరీఫ్ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం ఎస్.డి.ఆర్.ఎఫ్. క్రింద రూ.2281.79, 3173.09 కోట్ల మొత్తానికి నిధులను మంజూరు చేయడం కోసం 30.12.2016 తేదీన కొత్త ఢిల్లీలోని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖకుఒక కరవు వివరణను సమర్పించడమయింది.

ఇ) 8 జిల్లాలలోని అనగా శ్రీకాకుళం–15, ప్రకాశం–56, నెల్లూరు–27, చిత్తూరు–66, కడప–32, అనంతపురం–63, కర్నూలు–36, విజయనగరం–06, మొత్తం 301 మండలాలను కరవు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించడమయింది.

ఈ) రాష్ట్ర విపత్తు స్పందన నిధి నుండి గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సమస్యను అధిగమించడానికి ప్రభుత్వం ప్రాధాన్యతా ప్రాతిపదికపై రూ.35.00కోట్ల మొత్తాన్ని యు.ఎల్.బి.లలో నీటి సరఫరా కాలావధిని పెరుగుపరచి, పట్టణ నీటి సరఫరా సమస్యలను తగ్గించడానికి రూ.25.00 కోట్లను విడుదల చేసింది. తదుపరి దీనిని ఒక ప్రత్యేక కేసుగా పరిగణించి, ఎస్.డి.ఆర్.ఎఫ్. క్రింద కరవు ఉపశమనంలో భాగంగా రెయిన్ గన్‌లు, స్ప్రింక్లర్ల అమలు, నిర్వహణ వ్యయం కోసం రూ.103.50 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడమయింది.

II) అ) త్రాగునీటి సరఫరా : బోర్లను లోతు చేయడం, శుభ్రపరచడం మరియు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం, ప్రైవేటు వనరులు మొదలైన వాటిని అద్దెకు తీసుకోవడం ద్వారా జిల్లాలలోని త్రాగునీటి సమస్యను అధిగమించడానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టడమయింది.

ఆ) వ్యవసాయ శాఖ : రైన్‌గన్‌లు, స్ప్రింక్లర్లు, నీటి సరఫరా పైపులు, విత్తన సరఫరా ద్వారా భూసార, తేమ సంరక్షణ పనులు, కరువు కాలం తగ్గింపు చర్యలను చేపట్టడమయింది. ఉద్యానవన శాఖ కార్యకలాపాలతో సమ్మిళితమైనట్టి డీజిల్ పంపు సెట్ల సరఫరా కోసం, రెయిన్‌గన్‌లను వినియోగిస్తూ రక్షిత సాగునీటిని సమకూర్చేందుకు రూ.1463 లక్షలను

వినియోగించడమయింది. రాయలసీమ జిల్లాలు, ప్రకాశం జిల్లాలో రక్షిత సాగునీటి కోసం నీటిని సమకూర్చేందుకు సాగు గుంటల లైనింగ్ నిమిత్తం రూ.1430 లక్షలను వినియోగించడమవుతున్నది.

ఇ) **ఉద్యానవన శాఖ**: భూమిలోని తేమ అట్టిపెట్టడానికి తేమ వత్తిడి నుండి పంటలను రక్షించడానికి, 6,907 హెక్టార్ల మల్చింగ్ షీట్లు సరఫరా కోసం రూ.1,105.12 లక్షలను కేటాయించడమయింది. రూ.62,290.52 లక్షల ఆర్థిక కేటాయింపుతో కరవు ప్రభావిత జిల్లాలలోని 1,19,250 హెక్టార్లలో సూక్ష్మ సాగునీటి పద్ధతులను (డ్రిప్ & స్ప్రింక్లర్లు) ప్రోత్సహించడమయింది. కాయగూరలను ఉచితంగా లభింపచేయడం కోసం కిచెన్ గార్డెనింగ్‌కు స్వయం సహాయక బృందాల ద్వారా 63,634 కాయగూరల మినీ కిట్లను పంపిణీ చేయడమయింది.

ఈ) **గ్రామీణ ఉపాధి:** కరవు ప్రభావిత మండలాల్లో 100 రోజులు పూర్తి చేసినట్టి కుటుంబాల కోసం మరో 50 రోజులు వేతనంతో కూడిన ఉపాధిని కల్పించడమవుతున్నది.

ఉ) **పశు సంవర్ధక శాఖ** : 5,161 ఉత్పాదక పశువులకు వర్తింపుచేస్తూ కిలో రూ.3.50ల చొప్పున 2,325.00 మెట్రిక్ టన్నుల టి.ఎం.ఆర్ పశు గ్రాసాన్ని పంపిణీ చేయడమయింది. 15,564 పశువులకు వర్తింపు అయ్యేలా కిలో రూ. 2.00 ల చొప్పున 7,004.00 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న గడ్డి బేళ్లను పంపిణీ చేయడమయింది. 64,370 మంది రైతులకు లబ్ధిని చేకూరుస్తూ 60 రోజుల పాటు 1.9 లక్షల ఉత్పాదక పశువులకు వర్తింపు అయ్యే విధంగా కిలో రూ.4/- ల చొప్పున 23,173 మెట్రిక్ టన్నుల పశుదాణాను సరఫరా చేయడమయింది. 75 శాతం సబ్సిడీపై 1,136.00 మెట్రిక్ టన్నుల మెరుగు పరచిన రకం పశుగ్రాసం విత్తనాలను సరఫరా చేయడమయింది. 2.27 ఎల్ఎమ్‌టిల పశుగ్రాసం దిగుబడి అంచనాతో 22,720 హెక్టార్లను పశుగ్రాసం సాగు క్రిందకు తీసుకురావడమయింది.

డా. ఎం. గేయానంద్: అధ్యక్షా, కరవు అంటేనే రాయలసీమ ప్రాంతంలో త్రాగునీటి సమస్య. అనంతపురం జిల్లాలో కొన్ని వందల గ్రామాల్లో తీవ్రమైన త్రాగునీటి సమస్య ఉంది. త్రాగునీటిని రవాణా చేయడం ద్వారా అనంతపురం జిల్లాలోని సరఫరా చేయవలసిన అవసరముంది. గతంలో అనంతపురం జిల్లాలో రవాణా చేయడం ద్వారా నీరు సరఫరా చేసినందుకు ప్రభుత్వం చాలా బిల్లులు చెల్లించవలసి ఉంది. ఈ సారి రాయలసీమ ప్రాంతంలోని అనంతపురం, కర్నూలు, కడప మరియు చిత్తూరు జిల్లాలలో త్రాగునీటి సమస్యను ఎదుర్కోవడానికి ఎన్ని నిధులను కేటాయిస్తున్నారో చెప్పవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ (పట్టభద్రుల నియోజకవర్గం – శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం): అధ్యక్షా, రాష్ట్రం ఇచ్చిన కరవు నివేదికను దృష్టిలో పెట్టుకుని ఇప్పటివరకు కేంద్రం ఏమైనా నిధులను విడుదల చేసిందా? ఎందుకంటే, డిసెంబరు నెలలోనే మనం నివేదిక ఇచ్చాము. ప్రస్తుతం మార్చి నెలలో ఉన్నాము. ఇంత వరకూ కేంద్రం ఏమైనా నిధులను విడుదల చేసిందా అనే విషయం గురించి మంత్రిగారు

తెలియజేయాలి. 100 రోజులు పని దినాలు పూర్తి చేసిన కుటుంబాలకు మరొక 50 రోజులు వేతనంతో కూడిన ఉపాధి కల్పించబడుతుందని చెప్పారు. 100 రోజులు దాటి అదనంగా పనులను ఇప్పటివరకు ఎన్ని కుటుంబాలకు కేటాయించారో చెప్పవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ. 10.10

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం – చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు): అధ్యక్షా, ప్రకాశం జిల్లా పడమటి మండలాలైన మార్కాపురం, గిద్దలూరు, ఎర్రగొండపాలెం ప్రాంతాలు త్రాగునీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. మంచినీటి ట్యాంకరు వస్తే పోటీపడి కొట్టుకునే పరిస్థితి ఉంది. అదేవిధంగా చిత్తూరు జిల్లా పడమటి మండలాలలో కూడా త్రాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. హంద్రీనీవా, గాలేరు – నగరి, వెలుగొండ ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురికావడం దీనికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. ట్యాంకర్ల ద్వారా అధికంగా రక్షిత నీటిని సరఫరాచేసే ప్రక్రియ గురించి ఇక్కడ సమాధానంలో లేదు. దయచేసి వీటికి సమాధానం చెప్పాల్సిందిగా మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాము.

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప: అధ్యక్షా, అనంతపురం, కడప, కర్నూలు, ప్రకాశం జిల్లాలను కరువు ప్రాంతాలుగా గుర్తించడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగారు కూడా ఒకసారి సమీక్షించి, ఈ ప్రాంతాలన్నింటికీ నీరు అందించాలనే ఉద్దేశంతో నిధులు కేటాయించి, జిల్లా కలెక్టర్లను బాధ్యత తీసుకుని ఎంత డబ్బయినా ఖర్చుపెట్టి మంచినీటి కొరత లేకుండా చేయమని ఆదేశాలివ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను.

## అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు

ప్రశ్న నెం. 9534 (32)

శ్రీ గౌనివారి శ్రీనివాసులు, ఎం.ఎల్.సి., (నామినేటెడ్)

గౌరవనీయులైన కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో అసంఘటిత రంగంలో గుర్తించిన కార్మికుల సంఖ్య ఎంత?
ఆ) చంద్రన్న బీమా పథకం క్రింద నమోదు చేసుకున్న వారి వ్యక్తుల సంఖ్య ఎంత?
ఇ) అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలను చెల్లించని విషయం వాస్తవమేనా; అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

(గౌరవనీయులైన కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రివర్యులు శ్రీ కె.అచ్చెన్నాయుడు)

అ) ప్రజా సాధికార సర్వే ద్వారా అసంఘటిత రంగంలో ఇప్పటి వరకు 2.10 కోట్ల మంది కార్మికులను గుర్తించడమయింది.
ఆ) రాష్ట్రంలో ఇప్పటివరకు 2.10 కోట్ల అసంఘటిత రంగ కార్మికులను చంద్రన్న బీమా పథకంలోకి తీసుకొనిరావడమయింది.
ఇ) లేదండీ.

## భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి

ప్రశ్న నెం. 9584 (33)

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నుండి రుణ ప్రాతిపదికపై "చంద్రన్న బీమా పథకానికి" రూ.270 కోట్ల నిధుల మొత్తాన్ని కేటాయించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, బోర్డు ఖాతాలోకి ఆ మొత్తాన్ని తిరిగి డిపాజిట్ చేయడానికి తీసుకున్న చర్యలేమిటి?

(గౌరవనీయులైన కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రివర్యులు శ్రీ కె.అచ్చెన్నాయుడు)

అ) లేదండీ. చంద్రన్న బీమా క్రింద ప్రీమియం చెల్లింపు కోసం ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుండి రూ. 234 కోట్లు మొత్తాన్ని (జీవిత బీమా సంస్థకు రూ.170 కోట్లు మరియు ఓరియంటల్ బీమా సంస్థకు రూ. 64 కోట్లు) అడ్వాన్సుగా చెల్లించడమయింది.

ఆ) ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు వర్తించదగిన విధంగా దామాషా మేరకు అడ్వాన్సును తిరిగి చెల్లించడం కోసం 2017-18 ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్‌ను కేటాయించే ప్రతిపాదనను బడ్జెట్‌లో పరిశీలించడమవుతున్నది.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు (శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు 2.10కోట్ల మందిని గుర్తించినట్లుగా ప్రకటించారు సంతోషం. కానీ, పది సంవత్సరాల క్రితమే ఆంధ్రప్రదేశ్ 13 జిల్లాల్లో రెండుకోట్ల మంది అసంఘటితరంగ కార్మికులు ఉన్నారని ఒక కమిటీ నిర్ధారించిన మాట వాస్తవమేనా? సోషియో ఎకనామిక్ సర్వేలో జనాభా లెక్కలు, వయో పరిమితుల లెక్కల ప్రకారంగా గత పది సంవత్సరాలలో ఈ 13 జిల్లాలలో మూడుకోట్ల మంది అసంఘటితరంగ కార్మికులున్నారని తేలింది. కాబట్టి, లెక్కలో తేలినదానిని సవరించడానికి పునఃపరిశీలన చేయండి.

ఈ అసంఘటిత రంగంలో గుర్తింపు పొందినవారికి, వారి సంక్షేమం కింద, వారి పిల్లలకు చదువుకోవడానికి, పని కల్పించడానికి, ప్రమాదాలు జరిగి అంగవైకల్యానికి గురైనప్పుడు, మరణాలు సంభవించినప్పుడు, లేదా పిల్లల వివాహం వంటి సందర్భాల్లో కేటాయించబడిన డబ్బు ఎంత? అది ఏ పద్దులో నుంచి కేటాయించారు? ఇప్పటివరకూ ఎంత ఖర్చు పెట్టారు? దీనికి సంబంధించిన వివరాలేమైనా చెప్తారా?

శ్రీ కె.అచ్చెన్నాయుడు: అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కేవలం పరిశ్రమల్లో పనిచేసిన వారినే కార్మికులుగా ప్రభుత్వాలు గుర్తించాయి. కానీ, దేశంలో మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాత అసంఘటిత రంగంలో పనిచేసినవారిని కార్మికులుగా గుర్తించి వారికి కూడా ప్రభుత్వ పక్షాన సహాయమందించాలనే నిర్ణయం తీసుకున్న మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: పాయింట్ ఆఫ్ ఆర్డర్ అధ్యక్షా.

శ్రీ కె.అచ్చెన్నాయుడు: అసంఘటిత రంగ కార్మికులను గుర్తించమని 15 సంవత్సరాలముందే కేంద్రప్రభుత్వం చట్టం తీసుకువచ్చినా, గత ప్రభుత్వాలేవీ ఆ చట్టాన్ని చూడలేదు. మొట్టమొదటిసారి ఆ చట్టాన్ని బయటకు తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసంఘటిత రంగంలో పనిచేసినవారిని కూడా కార్మికులుగా గుర్తించిన ప్రభుత్వం చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. అయితే గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు ఈ పది జిల్లాల్లో ఎనిమిది కోట్లమంది ఉన్నారని లెక్కచెప్పారు. మేము ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబాన్ని సర్వే చేశాము. ప్రజా సాధికారిక సర్వేలో ఎక్కడో కూర్చుని రాయడంకాదు. ఒక ఉద్యమం రూపంలో ప్రతి ఇంటికీ, ప్రతి వ్యక్తి వద్దకూ వెళ్ళి సర్వే చేయగా వ్యవసాయ కూలీలు 1.50కోట్లమంది, భవన నిర్మాణ కూలీలు 30లక్షల మంది ఉన్నట్లుగా తేలింది. వీరు కాకుండా చిన్న చిన్న సంస్థలు, స్వయం ఉపాధిలో పనిచేసేవారు 30లక్షల మంది ఉన్నట్లుగా గుర్తించాము. ఇంకా కొన్ని చోట్ల సర్వే జరుగుతోంది. కొంతమంది వలసలు వెళ్ళగా, కొంతమంది ఇతర రాష్ట్రాల్లో ఉన్నారు. నిరంతరాయంగా సర్వే కేంద్రాలు ఏర్పాటుచేసి వారిని కూడా సర్వే చేసుకొమ్మని అవకాశాన్నివ్వడం జరిగింది.

దేశంలో ఎక్కడాలేని విధంగా చంద్రన్నబీమా పథకాన్ని ఏర్పాటుచేశాము. అందులో చాలామంది సభ్యులున్నారు. గతంలో మన గ్రామాల్లో ఎవరైనా చనిపోతే వెళ్ళి ఓదార్చడం తప్ప ఒక్కపైసా కూడా ఇవ్వలేదు. అయితే ఇప్పుడు గ్రామాల్లో ఎవరైనా చనిపోతే రూ.30,000 అందచేయడం జరుగుతోంది. చనిపోయిన ఇరవైనాలుగు గంటల్లోనే మా గ్రామైకసంఘ సభ్యులు వారికి నగదు అందచేసి వారియొక్క క్లెయిమ్స్‌ను పది, పదిహేనురోజుల్లో పూర్తిచేయడం జరుగుతోంది. అదేవిధంగా ఎవరైనా ప్రమాదంలో చనిపోతే వెంటనే రూ.5,000 ఇస్తున్నాము. వారికి నగదు అందచేయాలంటే కొంత ఆలస్యం జరుగుతోంది. వారి మరణ ధృవీకరణకు పోస్టుమార్టం, ఎఫ్.ఐ.ఆర్ వంటి పత్రాలు వచ్చేసరికి కొంత సమయం పట్టడంవల్ల ఆలస్యమవుతోంది.

అసంఘటిత కార్మికులు ఎంతమంది ఉన్నా వారందర్నీ బీమాలోకి తీసుకుని సహాయమందించాలనే కార్యక్రమాన్ని చేస్తున్నామని నేను స్పష్టంగా సభ్యులందరికీ మాట ఇస్తున్నాను. ఇప్పటివరకూ ఆంధ్రప్రదేశ్‌లో 32,120 మంది సాధారణ మరణం సంభవించినవారు రిజిస్ట్రేషన్ అయితే అందులో 23,976 మందికి సంబంధించిన క్లెయిమ్స్‌ను ఇప్పటికే సెటిల్ చేసి రూ.69.30కోట్లు వారందరికీ చెల్లించడం జరిగింది. ప్రమాదంలో మరణించిన మొత్తం 3946 మందిలో 845 కేసులు సెటిల్ చేశాము.

ప్రతివారమూ ఎల్.ఐ.సివారితో, ఓరియంటల్ ఇన్స్యూరెన్స్ వారితో మాట్లాడుతున్నాము. దీనిపై ముఖ్యమంత్రిగారు కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఎఫ్.ఐ.ఆర్, లీగల్ హెయిర్ సర్టిఫికేట్స్, పోస్టుమార్టమ్ రిపోర్టుల గురించి కార్యాలయాల చుట్టూ తిరగకుండా సహాయం చేయమని పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చాము. వాటన్నింటినీ ఆన్‌లైన్ చేసి క్లెయిమ్స్ అన్నీ వెంటనే సెటిల్ చేయడానికి అన్ని విధాలా ప్రయత్నం చేస్తున్నాం. ఇందులో ఎటువంటి లోపాలు లేకుండా దేశంలో ఒక ఆదర్శవంతమైన పథకంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నాలు చేస్తున్నాం. ఇటీవల రూ.270కోట్లు ఇన్స్యూరెన్స్ కూడా కట్టాము. అందులో ఎల్.ఐ.సివారికి రూ.170కోట్లు, ఓరియంటల్ ఇన్స్యూరెన్స్‌కు రూ.64కోట్లు కట్టడం జరిగింది.

అయితే, మనకు బడ్జెట్ కేటాయించేది ఏప్రిల్‌లో కాగా, ఈ పథకాన్ని మనం అక్టోబర్‌లో తీసుకున్నాం. అందుకే వెల్ఫేర్‌బోర్డు నుంచి అడ్వాన్స్‌గా కొంత డబ్బు పే చేసి ఇన్స్యూరెన్స్‌కు కట్టాము. ముఖ్యమంత్రిగారు ఈరోజు ప్రవేశపెడుతున్న బడ్జెట్‌లో చంద్రన్నబీమాకు కొంత కేటాయించడం జరుగుతుంది. ఇకనుంచి ఏ ప్రభుత్వం ఉన్నా, ఏ వ్యక్తి ఉన్నా ఈ పథకం ఆగిపోవడానికి వీల్లేదని, ఈ పథకం చిరస్థాయిగా ఉండాలని, ప్రతి ఒక్క పేదవాడికి అన్యాయం జరగకుండా కొంత ఊరటనివ్వాలని ఈ

పథకాన్ని ఈ సంవత్సరం బడ్జెట్‌లో ప్రవేశ పెట్టడానికి అన్ని ఏర్పాట్లు చేశాము. దీనిపై ఎవరూ అనుమాన పడాల్సిన అవసరంలేదు.

ఉ. 10.20

శ్రీ కె. అచ్చెన్నాయుడు: ఈ పథకం గురించి ఇంకా ఎక్కువగా ప్రచారం చేసి, ప్రజలందరికీ తెలియజేసి, ఈ పథకాన్ని వర్తింప చేయడానికి అన్ని విషయాలలో సహకరించాలని సభ్యులకు, రాష్ట్రంలో ఉన్న అసంఘటిత కార్మికులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం తరఫున, ముఖ్యమంత్రిగారి తరఫున మీ ద్వారా అందరికీ విన్నవించుకుంటూ ఈ పథకాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు: అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చాలా సుదీర్ఘంగా చెప్పారు కాని, మేము అడిగిన దానికి సమాధానం చెప్పలేదు. మేము అడిగేదేమంటే నిర్మాణరంగ కార్మికుల యొక్క సెస్ ద్వారా జమ అయిన డబ్బుల నుండి రూ.270కోట్లు.....

మిస్టర్ ఛైర్మన్: అది తరువాత ప్రశ్నలో వస్తుంది.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు: అధ్యక్షా, మంత్రిగారు రెండు ప్రశ్నలకు కలిపి సమాధానం చెప్పారు కాబట్టి సమయాన్ని సేవ్ చేయొచ్చు.

మిస్టర్ ఛైర్మన్: ప్రశ్న నెంబరు 2 మరియు 3. Yes.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు: అధ్యక్షా, నా పాయింట్ ఏమంటే ఆ డబ్బు తిరిగి ఆ సెస్‌కి చెల్లిస్తారా అనేది కీలకమైనది. దాదాపు 15లక్షల మంది సెస్ ద్వారా కట్టిన డబ్బులు ఈ విధంగా వేరేదానికి డైవర్ట్ అవుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేశారు. మంత్రిగారికి మెమోరాండంను కూడా ఇచ్చారు. అయితే ఆ డబ్బు తిరిగి వారికే చెల్లించాలి. పోగా, ఇంతకు ముందు సెస్‌లో నిర్మాణ రంగంలో ఉన్నటువంటి వారికి రూ.60,000/- ఇచ్చేది, చంద్రన్న బీమా పేరుతో దానిని రూ.30,000/-లకు తగ్గించి, వాళ్లు ఆందోళన చేసిన తరువాత మంత్రిగారి యొక్క చొరవతో దీనిలో రూ.30,000/-, అందులో రూ.30,000/- ఇస్తామని చెబుతున్నారు. అది తీవ్రమైన అన్యాయమైన విషయం. వారి స్కీమ్ ప్రకారం వారికి చెందాల్సిందిన రూ.60,000/- వారికి చెందేలా చేయాలి ఇక్కడ రూ. 30,000/-,లకు, అక్కడ రూ.30,000/-లకు వారు అడుక్కు తినాల్సిన పని లేదు. డబ్బులు వారివి. ప్రభుత్వం సొమ్ము ఒకరిది, సోకు ఒకరిది అన్నట్లుగా ఇష్టం వచ్చినట్లు చేయడం న్యాయం కాదు. గౌరవ మంత్రిగారు చెప్పేదేమంటే దేశంలో కార్మికులంటే ఫ్యాక్టరీలలో పనిచేసేవారే అనేవారట. 1947వ సంవత్సరంలో ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్ట్, 1948వ సంవత్సరంలో ఫ్యాక్టరీస్ యాక్ట్ వచ్చాయి. ఎవరు కార్మికుడు, ఎవరు అసంఘటిత రంగ కార్మికుడు, ఎవరికి ఎంప్లాయి, ఎంప్లాయర్ రిలేషన్ ఉన్నదీ, ఎక్కడైనా ఎంప్లాయ్‌కు ఏ రిలేషన్‌షిప్ లేకపోతే government of the day workmen క్రిందకు వస్తాడని స్వాతంత్ర్యం వచ్చి, రాకముందే డిఫైన్ చేయబడింది.

మిస్టర్ ఛైర్మన్: ఇక్కడ ప్రశ్న ఏమంటే....

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు: మంత్రిగారు చెప్పినదానికి చెబుతున్నాను అధ్యక్షా, point of order sir. Workmen has already been defined, but the Government is not taking care of. మోహన్‌కందా గారు చీఫ్ సెక్రటరీగా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సర్వే ప్రకారంగా లెక్కలు వేయడం జరిగింది. ప్రభుత్వం దగ్గర రిపోర్టులు ఉన్నాయి.

శ్రీ రాము సూర్యారావు (ఉపాధ్యాయ నియోజకవర్గం – తూర్పు, పశ్చిమ గోదావరి): అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన అంశాలు చాలా బాగున్నాయి. కానీ అమలు పరచే విషయంలో చాలాచోట్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దయచేసి మరింత ఎఫెక్టివ్‌గా మంత్రిగారు చర్యలు తీసుకోవాల్సిందిగా మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ కె. అచ్చెన్నాయుడు: అధ్యక్షా, నేను మొదటే చెప్పాను, చట్టమైతే కేంద్రప్రభుత్వం చేసింది కాని, ఏ రాష్ట్రప్రభుత్వం అమలు చేయలేదు. మొదటిసారిగా అమలు చేసిన ప్రభుత్వం మనదే. అయితే మొదటే చెప్పాను, సంవత్సరం మధ్యలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టాము. అందువల్ల బడ్జెట్‌లో కేటాయింపులు లేవు కాబట్టి అసంఘటిత రంగ కార్మికులను కూడా ఈ పథకంలో పెట్టాము కాబట్టి బోర్డు నుండి అడ్వాన్సు ఇచ్చాము. మరలా ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేటాయింపులు పెట్టిన తరువాత బోర్డుకు చెల్లించవలసిన డబ్బు చెల్లిస్తాము. అందులో ఎక్కడా controversy లేదు. రెండవది గతంలో ఈ కన్‌స్ట్రక్షన్ బోర్డులో సాధారణ మరణం పొందితే రూ.20,000/- ఇచ్చేవారు. నేను మంత్రిగా వచ్చిన తరువాత దానిని రూ.60,000/-లకు పెంచాము. అయితే కన్‌ఫ్యూజన్ లేకుండా ఉండేందుకు అన్ని ఇన్సూరెన్సులు కలిపి చంద్రన్న బీమా పేరుమీదకు తీసుకురావాలని ఒక కార్యక్రమం తీసుకురావడం వల్ల ఇక్కడ సాధారణ మరణాలకు రూ.30,000/- ఇస్తున్నాము. అక్కడ రూ. 60,000/- ఉంది కాబట్టి రెండూ డీవియేట్ అయ్యాయి. అయినా సరే అసంఘటిత రంగ కార్మికులకు చెల్లించాల్సిన రూ.30,000/-, భవన నిర్మాణ రంగ కార్మికులకు చెల్లించవలసిన రూ. 60,000/-లలో రూ.30,000/- చంద్రన్న బీమాలో ఇస్తున్నాము. మిగతా రూ.30,000/- ఎవరి రికమండేషన్ అవసరం లేకుండా పేరు వచ్చిన వెంటనే ఆన్‌లైన్‌లో పెట్టి వారి అకౌంట్‌లో డబ్బులు వేస్తున్నాము. గౌరవ సభ్యులు శ్రీ రాము సూర్యారావు గారు చెప్పినట్లు అమలు చేయడంలో కొన్ని ఇబ్బందులు వున్నాయి. అవన్నీ స్ట్రీమ్‌లైన్ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

MR. CHAIRMAN: All the remaining questions i.e. Q.Nos.9525 (34), 9463 (35), 9450 (36), 9422 (37), 9552 (38),9460 (39) and 9407(40) are postponed.

## 3) 2017&18 సంవత్సరానికి వార్షిక ఆదాయ–వ్యయ పట్టిక (బడ్జెట్) సమర్పణ

MR. CHAIRMAN: Now, We will take-up Item No.III of the Agenda. Dr. P. Narayana, Minister for Municipal Administration and Urban Development will present the Annual Financial Statement (Budget) for 2017-2018.

(ఈ సందర్భంలో ఆర్థిక శాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడి తరఫున మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యులు, డా.పి.నారాయణ, 47 పేజీల బడ్జెట్ ప్రసంగ పాఠాన్ని సభలో చదివారు.)

(పేజీ నెం.3, పేరా నెం.7 వద్ద, సభ్యులు డా. ఎం. గేయానంద్ – " కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం రద్దు చేయమంటుంటే దానికి పురస్కారాలు ఏమిటి సార్ ఇది" అని అన్నారు.)

(పేజీ నెం.30, పేరా నెం.90 వద్ద, సభ్యులు డా. ఎం. గేయానంద్ – "మధ్యాహ్న భోజన సదుపాయం విషయమై పాఠశాలలతో పాటు కళాశాలలకు కూడా మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెడతామని హామీ ఇచ్చారు, అది ఏమైంది" అని అన్నారు.)

మ. 12.30

## 4) 2017–18 సంవత్సరానికి వ్యవసాయ, అనుబంధ రంగాల బడ్జెట్ సమర్పణ

MR. CHAIRMAN: Now, We will take-up Item No.IV of the Agenda. Sri Ch. Ayyannapatrudu, Minister for Panchayat Raj & RWS, NREGS will present the Agriculture and Allied Sectors (Budget) for 2017-2018.

(ఈ సందర్భంలో వ్యవసాయం, పశుసంవర్ధక మరియు మార్కెటింగ్ శాఖామాత్యులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు తరఫున పంచాయితీరాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్ శాఖ మంత్రి శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు, 31పేజీల వ్యవసాయ బడ్జెట్ ప్రసంగ పాఠాన్ని సభలో చదివారు.)

(పేజీ నెం.31లో బడ్జెట్ ప్రసంగ పాఠానంతరం గౌరవ సభ్యులు తమ హర్షధ్వానాలను వ్యక్తం చేశారు.)

MR. CHAIRMAN: Continuously, we sat 3 Hours Fourty Minutes and all the Members have also co-operated. Thank you Mr. Ayyannapatrudu.

Now, the House is adjourned to meet again tomorrow at 10-00 a.m.

(Then, the House was adjourned at 1-40 p.m. to meet again on Thursday the 16th March, 2017.)

* * *